



## 'బీసీ బంధు'తో ఉపాధి



బీసీ బంధు సహాయంతో నూతనంగా తెచ్చుకున్న మిషన్

కంగ్టి, నవంబర్ 5 : బీఆర్ఎస్ ప్రభుత్వం మూడునెలల క్రితం అం దించిన బీసీ బంధుతో నిరుపేద వడ్రంగికి ఉపాధి దొరికింది. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం చౌకన్‌పల్లి గ్రామానికి చెందిన వడ్ల రాజు గ్రామంలో వడ్రంగి పని చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. వడ్రంగి పను ల్లో సైతం కొత్తపుంతలు తొక్కతుండటంతో పాటు నూతన యంత్రాలను వినియోగించుకుని తమ పనులను కొనసాగిస్తున్నారు. రాజుకు నూతన యంత్రం లేకపోవడంతో వడ్రంగి పనులకు అవకాశం రావడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇటీవల చేతివృత్తుల వారికి రూ. లక్ష ఆర్థిక సహయం అందజేయడంతో వడ్లరాజు దానికోసం దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు గ్రామంలో విచారించి రూ.లక్షను మంజూరు చేసి, స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. దీంతో రాజుకు అం దిన లక్షతో గ్రామంలో యంత్రాన్ని తెచ్చుకొని పనులు చేస్తున్నాడు. రూ. 70వేలు యంత్రం, రూ. 30వేలతో షెడ్డు నిర్మించుకున్నట్లు రాజు తెలిపారు. కేసీఆర్ చేతివృత్తుల వారికి సహయం అందించడంతో తమ సమస్యలు తీరాయని ఆయన పేర్కొన్నారు.

## మాసాన్‌పల్లిలో బీఆర్ఎస్‌లో చేరికలు

కల్హేర్, నవంబర్ 5 : మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆరేండ్లల్లో చేపట్టిన అభివృద్ధి, ప్రగతికి ఆకర్షితులమై చేరామన్నారు. గతంలో పాలించిన పాలకులు ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని వారు విమర్శించారు. పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మెలసి గ్రామాభివృద్ధికి తోడ్పాటును అందిస్తానన్నారు. గతంలో పాలించిన పరిపాలన కంటే బీఆర్ఎస్ పార్టీ పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. ఎమ్మెల్యేను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సైనికుల పనిచేస్తామన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారు.. కోర్ల అంజిరెడ్డి, దత్తారెడ్డి, విఠల్‌రెడ్డి, బైండ్ల పోచయ్య, పండరి, చిల్వరి రాములు, దేవయ్య, కంగ్రెపల్లి సాయిలు, అనంత్, బాల్‌రెడ్డి, వల్లూరి దేవయ్య, చిల్వరి రాములు, కర్రె దేవయ్యతో పాటు వందమంది కార్యకర్తలు ఉన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

## లెక్కలు పక్కాగా తెలుపాలి

అందోల్, నవంబర్ 5 : అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల లెక్కలను పక్కాగా ఉండేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ వ్యయ ఎన్నిల పరిశీలకుడు కేపీ. జయశంకర్ అన్నారు. ఆదివారం అందోల్ తహసీల్దార్ రిటర్నింగ్ కార్యాలయన్ని అయన సందర్శించారు. కార్యాలయంలో అధికారులు అభ్యర్థుల ఖర్చులు లెక్కలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట నోడల్ అధికారి బాలాజీ, అసిస్టెంట్ వ్యయ అధికారి సోమ్యానాయక్, డిప్యూటి తహసిల్దార్ మధుకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు సునీతాలక్ష్మారెడ్డి ప్రచారం

హత్నూర, నవంబర్ 5 : నేడు హత్నూర మండలంలోని పలుగ్రామాల్లో నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండలంలోని దేవునిగుడితండా, సిరిపురం, తెల్లరాళ్ల తండా, గోవిందరాజ్‌పల్లి, లింగాపూర్, చీక్‌మద్దూర్, కొన్యాల, పన్యాల, మధిర గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నందున మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## మాయికోడ్ హనుమాన్ ఆలయంలో హోమం

మనూరు, నవంబర్ 5: మండలంలోని మాయికోడ్‌లో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయంలో ప్రతినెలా మొదటి ఆదివారం హోమం నిర్వహిస్తూ వస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతినెల ఒక కుటుంబం పాల్గొని పూజలు చేస్తారన్నారు. ఆదివారం నిర్వహించిన హోమంలో గ్రామానికి చెందిన మల్ గొండ కుటుంబ సభ్యులు హోమం నిర్వహించారు.

# దామో..దొర(దామోదర)ను తరిమి కొట్టాలి

**అభివృద్ధిని అడ్డుకుంటున్నది దామోదర రాజనర్సింహ**

- అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లోకి..
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



మునిపల్లి : బీఆర్ఎస్‌లో చేరుతున్న గోంగ్లూర్ గ్రామానికి చెందిన ఇతర పార్టీల నాయకులు

మునిపల్లి, నవంబర్ 5: అభివృద్ధిని చూసే కాంగ్రెస్, బీజేపీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దగోపులారం, చిన్నచెల్మడతో పాటు పుల్కల్ మండలంలోని ఇతర పార్టీల నాయకులు ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్‌పై నమ్మకం లేకనే.. బీఆర్ఎస్ వైపు ప్రజలు చూస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో భాగస్వామలు కావాలనే కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు.

**అభివృద్ధిని అడ్డుకున్నది దామోదరే..**

అందోల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకుంటున్నది దామోదర రాజనర్సింహ్మానే అని ఎమ్మెల్యే అన్నారు. ఆదివారం మండలంలోని బుసారెడ్డిపల్లిలో విలేకర్లతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక కృషితో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుంటే.. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే దామోదర రాజనర్సింహ అభివృద్ధి పనులపై కోర్టుల్లో కేసులు వేస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నట్లు చెప్పారు.

**తరిమి...తరిమి కొట్టాలి**

అభివృద్ధిని అడ్డుకుంటున్న దామోదార రాజనర్సింహను అందోల్ ప్రజలు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో తరమి.. తరిమి కొట్టాలని సూచించారు. పుల్కల్ మండలంలోని గోంగ్లూర్ గ్రామానికి చెందిన 150మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు జోగిపేట మార్కెట్ కమి టీ చైర్మన్ పల్లె సంజీవయ్య ఆధ్వర్యం లో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలోని అల్లాపూర్‌లో రాయికోడ్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు.

**క్రాంతికిరణ్ గెలుపు ఖాయం**

రాయికోడ్, నవంబర్ 5 : కాంగ్రెస్, బీజేపీ ఎత్తులను చిత్తు చేసి అందోల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్ భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వరాజుపాటిల్ అన్నారు. మండలంలోని ఇటిక్యాపల్లి, మాదాపూర్, దౌల్తాబాద్, శాపూర్ గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన ఇంటింటికీ ప్రచారానికి అపూర్వ స్పంద న లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి, అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ రెండోసారి గెలిపిస్తామని గ్రామాల్లో ప్రజలు ఘంటాపథంగా తెలియజేశారు. కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్యాక్రమంలో ఎంపీటీసీలు శివకుమార్‌పాటిల్, నిరంజన్, పండరి, సర్పం చ్ విఠమ్మకిష్టారెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ విఠల్, వరం వైస్ తుకారం కురుమ, నాయకులు మారుతి, రవీందర్ ఉన్నారు.



రాయికోడ్ : ఇటిక్యాపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

**తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ మీదే నమ్మకం**

వట్‌పల్లి/అందోల్ నవంబర్ 5 : తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం మీదనే ఆపరమైన నమ్మకం ఉందని, అందుకే బీఆర్ఎస్‌లోకే వలుసలుగా చేరుతున్నారని రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు రాహుల్ కిరణ్ పేర్కొన్నారు. ఆదివారం పోతులబోగుడలో టేక్మాల్ మండల కాంగ్రెస్ నాయకులు, అందోల్ మండలంలోని తాలేల్మా గ్రామ కాంగ్రెస్ నాయకులు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యపడుతున్నదని గ్రహించిన ప్రజలు సీఎం కేసీఆర్‌కు మద్ధుతుగా పార్టీలోకి వలుసలుగా చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి అందరితో పాటు సమ ప్రాధాన్యత ఉంటుందని, పార్టీలో చేరిన వారు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియాజేయలన్నారు.

# కాంగ్రెసోళ్లు మురిపిస్తరు.. తర్వాత ముంచేస్తరు

- కర్ణాటకలో కాంగ్రెస్ ప్రజలకు దోకబాజీ చేసింది
- అందరి కోసం నిలిచే నాయకుడికి అండగా ఉండాలి
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



మాసాన్‌పల్లి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు నిర్వహించని ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్, నవంబర్ 5: కాంగ్రెస్‌కు ఆరవై ఏండ్లు అవకాశమిస్తే అరచేతిలో వైకుంఠం చూపించి అందినంత ప్రజాధనాన్ని దోచుకుతిన్న రాబంధువులు వారని, మరొక్కసారి నమ్మితే నట్టేట మునిగిపోయే ప్రమాదముందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. అనంతరం మాసాన్‌పల్లిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఒక్కసారి అవకాశమిస్తే ఆరు హామీలను అమలు చేస్తామని చెప్పి ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.

ఆరు దశాబ్దాల పాటు కాంగ్రెస్‌కు ప్రజలు అవకాశమిస్తే ప్రజాసంక్షేమం, అభివృద్ధిని విస్మరించి అందినకాడికి దోచుకుతిని అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ పాలనలో ఏ అభివృద్ధి చేసిన మా హయంలోనే మంజూరు చేయించామని అబద్ధపు ప్రచారం చేయడం దారుణమన్నా రు. నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ అండదండలతో అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్నానన్నారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు రాంసింగ్, జడ్పీటీసీ నర్సింహరెడ్డి, ఎంపీపీ గుర్రపు సుశీల, సిర్గాపూర్ జడ్పీటీసీ రాఘవరెడ్డి, వైస్ ఎంపీ పీ నారాయణరెడ్డి, జడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు అలీ, సర్పంచులు కమలమ్మ, కిష్టారెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి, బాచేపల్లి పీఏసీఎస్ చైర్మన్ సంగారెడ్డి, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ దిలీప్, మాజీ అధ్యక్షుడు నారాయణరావు, శంకరంపేట్ ఎంపీపీ జంగం శ్రీనివాస్, శంకరంపేట్ పార్టీ మండల అధ్యక్షుడు మురళీపంతులు, నారాయణఖేడ్ మాజీ ఎంపీటీసీ ముజామీల్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.